# JR NATIONAL FENCING CHAMPION SHIP (2021 - 2022)

## Two City College students win big at fencing tourney

CITY BUREAU
Hyderabad

Two students of the Government City College have won medals in the Junior National Fencing competitions at Cuttack. P Vamshi and Baby Reddy, both in first-year BA, won gold and silver respectively. Principal Dr P Bala Bhaskar, who felicitated them, said games and sports help students reach higher levels and fulfill their aspirations.



*P Vamshi and Baby Reddy, both in first-year BA, won gold and silver respectively at the Junior National Fencing competitions.*

## జాతీయస్థాయి క్రీడల్లో సిటీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**దిశ, చార్మినార్ :** ఒడిశా రాజధాని కటక్‌లో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో సిటీ కళాశాల విద్యార్థులు ఇద్దరు పతకాలు సాధించి తమ సత్తా చాటారు. బీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న పి.వంశీ, కుమారి బేబీరెడ్డిలు జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ పోటీలలో బాలురు, బాలికల విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు. వారిని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాల భాస్కర్ అభినందించారు. ఈ సందర్భంగా బాల భాస్కర్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నతస్థితికి చేరుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, వారు భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించటానికి ఆయా తరగతి అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్ అవసరమైన సహకారం అందిస్తారని తెలియజేశారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ..ఆటలలో కృషిచేస్తే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటమే కాక, విద్యను ఏకాగ్రతతో అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకుంటారన్నారు.



మెడల్స్‌తో సిటీ కాలేజీ విద్యార్థులు

Wed, 06 July 2022
https://epaper.dishadaily.com/c/69018574

## జాతీయ స్థాయి క్రీడల పోటీలలో పథకాలు సాధించిన సిటీ కళాశాల విద్యార్థులు

యాకుత్‌పుర, జూలై 5 ప్రభాతవార్త : ఒరిస్సా రాజధాని కటక్‌లో జరిగిన జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో ప్రభుత్వ సిటీకళాశాలలో బిఏ ప్రథమం సంవత్సరం చదువుచున్న పి.వంశీ కుమారి, బేటీ రెడ్డిలు బాలురు, బాలికల విభాగంలో బంగారు,రజత పతకాలను సాధించారు. జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను సిటీ కలాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాల భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల డైరెక్టర ప్రసాద్ బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడల్లో ప్రతిభ



సిటి కాలేజీ విద్యార్థులు జాతీయ కాలేజీ క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ తన కార్యాలయంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ఒడిశాలోని కటక్ పట్టణంలో బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులు వంశీ, కుమారి బేబి రెడ్డి జూనియర్ నేషనల్ పెన్సింగ్ పోటీల్లో బంగారు, రజత పతకాలు సాధించారన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్‌బాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

- చార్మినార్, జూలై 5

## జాతీయస్థాయి క్రీడల్లో రాణించిన సిటీ కళాశాల విద్యార్థులు



ఫెన్సింగ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ టీచర్

చార్మినార్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పిబాల భాస్కర్ అన్నారు. మంగళవారం ఫెన్సింగ్ పోటీలో గెలుపొందిన ఇద్దరు క్రీడా కారులను ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ బాబుతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులే కాకుండా మానసికోల్లాసం, శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో రాణించాలన్నారు. ఒడిశా రాజధాని కటక్‌లో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కళాశాల విద్యార్థులు ఇద్దరు పతకాలు సాధించి సత్తా చాటారన్నారు. బీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న పి.వంశీ, కుమారి బేబీ రెడ్డి జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ పోటీలలో బాలురు, బాలికల విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించి, జాతీయస్థాయిలో కళాశాల పేరును నిలిపారని వారిని అభినందించారు. వారు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించటానికి అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్ సహకారం అందిస్తారన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో సిటీ కళాశాల విద్యార్థుల సత్తా



**నవతెలంగాణ-ధూల్‌పేట్**

ప్రభుత్వ సిటీ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించారు. ఒడిశా రాజధాని కటక్‌లో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు పతకాలు సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు కేవలం చదువులే కాకుండా మానసికోల్లాసం కోసం, శారీరకదృఢత్వం కోసం క్రీడల్లో కృషిచేసి విశేషంగా రాణించాలన్నారు. బీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న పి.వంశీ, కుమారి బేబీ రెడ్డిలు జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ పోటీలలో బాలురు, బాలికల విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించి, జాతీయస్థాయిలో కళాశాల పేరును నిలిపారని వారిని అభినందించారు. వారు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించటానికి ఆయా తరగతి అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్ అవసరమైన సహకారం అందిస్తారని తెలియజేశారు. ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఆటల్లో కృషిచేస్తే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటమే కాక, విద్యను ఏకాగ్రతతో అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకుంటారని అన్నారు. విజేతలను అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

నవతెలంగాణ Wed, 06 July 2022
https://epaper.navatelangana.com/c/69018876